

# జీవో 111 కు తూట్లు

జంట జలాశయాలను పరిరక్షిస్తూ
హైదరాబాద్,సికింద్రాబాద్ జంట నగరాలకు త్రాగునీటి భద్రత
కల్పించేందుకు తీసుకొచ్చిన 111 జీఓ అమలు ప్రస్తుతం ప్రశ్నార్ధకంగా
మారింది. జీవో111 పరిధి లో 84 గ్రామాలను మినహాయిస్తూ 10 కిలోమీటర్ల విస్తీర్ణం లో
భావి తరాల భవిష్యత్తు కోసం ఉమ్మడి రాష్ట్రల ఆనాటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి అర్జునరావు నేతృత్వంలో
1993 లో జీవో 111 పేరుతో ఉత్తర్వులను జారీ చేసారు.చెరువు నాలాలు బఫర్ జోన్ లు ఆక్రమణకు గురైతే వెంటనే స్పందించే
హైడ్రా అధికారులు మహానగరానికి ప్రాణాదారమైన త్రాగు నీరు అందించే నీటి వనరులైన ఉస్మాన్ ,హిమాయత్ సాగర్ లు అక్రమార్కుల
చెరలో చిక్కి శెల్యమవుతుంటే ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు
దీంతో జీవో 111 నియమ నిబంధనలను తుంగలో తొక్కి బ్రదర్స్ సారథ్యంలో సాగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాల పై ఏ ఒక్క అధికారి
నోరు మెదపక పోవడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది.ఆనాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం 111 జీవో లో ఉన్న ఆస్తులను కాపాడుకునేందుకు ఏకంగా
జీవో 111 నే సడలించేందుకు కుయుక్తులు పన్నారు పలు మార్లు ఎన్జీటీ ని ఆశ్రయించారు అయినప్పటికీ ప్రభుత్వానికి ఎన్ జి టీ నుండి
చుక్కెదురైంది.దీంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పాలకుల యొక్క అత్యాశకు చెక్కుపెట్టింది.అదే సమయంలో కొడంగల్ ఎంఎల్ ఏ
గా ఉన్న రేవంత్ రెడ్డి 111 జీవో ను పరిరక్షించాలని వందలాది పిర్యాదులు (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ )ఎన్ జి టీ కి చేసింది
వాస్తవం కదా ?
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేటికి రెండున్నర సంవత్సరాలు పూర్తి అయింది కానీ ఆనాడు 111 జీవో ను కాపాడాలని
వందలాది పిర్యాదులు చేసిన రేవంత్ రెడ్డి వందలాది బహుళ అంతస్తుల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతుంటే ఎందుకు
చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

డిడి9 వార్త,స్పెషల్ ఇన్వెస్టిగేషన్ విభాగం హైదరాబాద్



**సీఎంసీ పరిధిలో**
**అంతులేని అక్రమ నిర్మాణాలు**

**చెరువు నాలాల పరిరక్షణ సరే...**

**జంట జలాశయాలా**
**పరిస్థితి ఏంటి....**

**చెరువులు కుంటల**
**పరిరక్షణకేనా హైడ్రా?**

**జంట నగరాలకు త్రాగునీరు**
**అందించే జంట జలాశయాలను**
**విస్మరించారా?**

**ఒక్క కమిషనరేట్ ఉన్నప్పడే మేలు**

**మూడు కమీషనరేట్లున్న**
**ప్రయోజనం శూన్యం**

**కోట్లల్లో ప్రభుత్వ ఆదాయానికి**
**గండి కొడుతున్న అక్రమ**
**నిర్మాణదారులు**

**అక్రమ నిర్మాణ**
**దారులకు బ్రదర్స్ అండ**

**గడపదాటని**
**సీఎంసీ కమీషనర్ స్రృజన**

**"మామూళ్లు"తో సరే అంటున్న**
**క్షేత్ర స్థాయి అధికారులు**

**అవినీతికి అడ్డాగా మారిన టౌన్**
**ప్లానింగ్ విభాగం**

**ముఖ్యమంత్రి శాఖలోనే**
**అవినీతి తాండవిస్తోంది**





ముఖ్యమంత్రి యొక్క ప్రధాన గౌరవప్రదమైన మునిసిపల్ శాఖలో అవినీతి అక్రమాలు కోకొల్లలుగా జరుగుతున్నాయని విమర్శలు అత్యధికంగా వినిపిస్తున్నాయి.పిల్లి చీకటిలో పాలు తాగుతూ ఎవ్వరు చూడట్లేదు అనుకున్నట్లుగా మునిసిపల్ శాఖలో అవినీతికి పాల్పడడం చాలా సులభమే అంతే సులువుగా చేసిన అవినీతి అందరి కళ్ళకు కట్టినట్టు కనపడుతోంది అని తెలిసి కూడా తప్పులు చేయడం వెనుక సరైన చర్యలు తీసుకోకపోవడమే ఉన్నతాధికారుల వైఫల్యం అంటూ మేధావులు ఆరోపిస్తున్నారు. సీఎంసీ పరిధిలో 111 జివో ఉల్లంఘన,చెరువులు నాలాలు బఫర్ జోన్ ల అక్రమణ షరా మాములే అన్నట్లుగా నిర్మాణ దారులు టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక్కటై చేస్తున్న అవినీతి అక్రమాలకు వందల కోట్ల ప్రభుత్వ సంపద దుర్వినియోగం అవుతుంది అని ఆరోపణలు వినిపిస్తున్నాయి..అంతే కాదు తెలుగు రాష్ట్రాల ఉభయ ముఖ్యమంత్రుల ప్రధాన విభాగంలో పనిచేస్తున్న ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న అధికారుల మద్దతు గౌలిదొడ్డి లో నెలకొన్న ముప్పై వేల చదరపు గజాల్లో నిర్మాణాల్లో జరుగుతున్న కార్పొరేట్ పాఠశాల ది శ్రీ రామ్ అకాడమీ పుష్కలంగా మద్దతు ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ది శ్రీ రామ్ అకాడమీ పాఠశాల యాజమాన్యం పై డిడి9 వార్త వరుస కథనాలు ప్రచురించడం తో నార్సింగి టౌన్ ప్లానింగ్ అధికారులలో చలం వచ్చి పనులు ఆపుచేసి నోటీసులు జారీ చేయనున్నట్లు ఏసీపీ ఎన్ ప్రసీద తెలిపారు. అయినప్పటికీ కూడా అధికారుల నోర్లు నొక్కి యథేచ్ఛగా నిర్మాణాలు కొనసాగించడం వారియొక్క అర్ధరాజకీయ బలానికి నిదర్శనం నిలుస్తుంది.ఈ విషయం హైడ్రా అధికారులకు తెలిసిన ఏమీ చెయ్యలేని పరిస్థితి నెలకొంది. అంటే గరీబోడి ఇల్లులు కూల్చే హైడ్రా సంపన్న వర్గాలు నిర్మించే అక్రమ నిర్మాణాలు వైపు వెళ్లేందుకు సాహసించక పోవడం వెనుక ఆంతర్యం ఏమిటి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.హైడ్రా అధికారులకు న్యాయస్థానాలు మొట్టికాయలు వేసిన తమ పంథా మార్చుకుని పరిస్థితి లేదని సంపన్నలను వదిలి గరీబొళ్లు పై తమ పెత్తనాన్ని చలాయించడం పిచ్చుక పై బ్రహ్మాస్త్రమే అంటూ స్థానికులు విమర్శిస్తున్నారు.

**నార్సింగి సర్కిల్ జివో 111 లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలివే**

నార్సింగి సర్కిల్ జనవాడ వద్ద శంకర్ పల్లి వెళ్లే రోడ్డు మార్గంలో రోస్ట్ క్రంచ్ కేఫ్ దగ్గర సిల్వర్ రీస్ట్రీట్ పక్కన కుడి వైపున భారీ షెడ్డు(దాబా) అక్రమ నిర్మాణం యథేచ్ఛగా సాగుతోంది. అలాగే కొంచెం దూరంలో శంకర్ పల్లి వెళ్లే మార్గంలో మోకిల పోలీసు స్టేషన్ ఇవతల ప్రధాన రహదారి వెంబడి ఎడమ వైపు భారీ ఫంక్షన్ హాల్ 111 జివో ను ఉల్లంఘిస్తూ అక్రమ నిర్మాణం, కేఫ్ జో పక్కన సిల్వర్ వుడ్ వెనుక వైపు నాలాను ఆక్రమించి జరుపుతున్న షెడ్డు దాని పక్కననే మరో షెడ్డు అక్రమంగా 111 జిఓ ను ఉల్లంఘిస్తూ మరో అక్రమ నిర్మాణం బహిరంగంగానేచేపడుతున్నారు.అంతేకాదు జనవాడ మేకల గడ్డ గ్రామంలో ఫియాస్టా ఎదురుగా నిర్మిస్తున్న భారీ కాటేజెస్ జి ఓ 111 లోనే ఉండడం గమనార్హం. అదే దారిలో ఫియాస్టా దాటిన తరువాత ఎడమ వైపు పొలిమేర దగ్గర భారీ షెడ్డు అక్రమ నిర్మాణం కూడా సాగుతుండడం స్థానికులు ఆరోపించిన ఆరోపణలకు సాక్ష్యాలుగా నిలిచాయని స్థానికులు ఆరోపిస్తున్నారు

**మూటలు చేతులు మారడమేన కారణం**

ఆనాడు జీవో 111 ను బ్రతికించాలంటూ తహ తహా లాడిన వ్యక్తులు ఈనాడు ఆ వ్యవహారం పై నోరు మెదపకపోవడం మూటలు చేతులు మారటమేనంటూ స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.111 జీవో లో ఇంత అరాచకం జరుగుతున్న సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన అక్రమాలను అడ్డుకోకపోవడం వెనుక బ్రదర్స్ ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సీఎంసీ పరిధి లో వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయినప్పటికీ, అలాగే జీవో 111 కు తూట్లు పొడుస్తు ఆకాశాన్నంటే అక్రమ నిర్మాణాలు సాగిస్తూ ప్రభుత్వ ఖజానాకు వేలాది కోట్ల రూపాయలు గండి కొడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం వెనుక "షాడో" వ్యవస్థ ప్రభుత్వ యంత్రాంగాన్ని శాశిస్తుందనీ విమర్శలు వినిపిస్తున్నాయి ఇంట గెలిచి రచ్చ గెలవాలనే నానుడి మాట ముఖ్యమంత్రి తన సొంత మునిసిపల్ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలను పసి గట్టలేని ముఖ్యమంత్రి భయట జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎలా ఆపగలడని ప్రజలను ఎలా కాపాడగలడని ఏ నోట విన్నా ఇదే మాట వినిపించడం గమనార్హం.ఇప్పటికైనా ముఖ్యంత్రి స్పందించి తన శాఖ అయిన మునిసిపల్ జరుగుతున్నా అవినీతి అక్రమాలపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ నియమించి చర్యలు తీసుకోవాలని మేధావులు సైతం డిమాండ్ చేస్తున్నారు





This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500201. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.